క్లుప్తంగా

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ



మావుళ్లమ్మ అమ్మవారికి బంగారం సమర్పిస్తున్న దాతలు

భీమవరం(ప్రకాశం చౌక్): మావుళ్లమ్మ అమ్మవారికి బుధవారం తణుకు చెందిన పెనుగొండ మౌర్య సాయిశృతి దంపతుల 10 గ్రాముల బంగారం సమర్పించారు. అలాగే భీమవరం పట్టణానికి చెందిన గుండాసి మణికంఠ, లక్ష్మీ దంపతుల కుమారుడు నేహస్ర శ్రీరుద్ర 4 గ్రాముల బంగారాన్ని అందజేశారు. వీరికి ఆలయ ఉపప్రధాన అర్చకులు కొప్పేశ్వరావు పూజలు నిర్వహించి ప్రసాదం, అమ్మవారి చిత్ర పటం శేషవస్త్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణిధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ఆకివీడు: మండలంలోని సిద్ధాపురంలో కోడి పందేల స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో కోడి పందేలు వేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 3,500 నగదు, కోడి పుంజు, రెండు కత్తుల్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి.నాగబాబు చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

ఆరోగ్య సురక్ష శిబిరాల ప్రాధాన్యతను తెలియజేయాలి



భగ్గేశ్వరంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న భాను నాయక్

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ప్రాధాన్యతను వైద్య సిబ్బంది ప్రజలకు తెలియజేసి ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా ఉపవైద్యాధికారి డా.భాను నాయక్ కోరారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో గర్భిణులకు సేవలందించి వారికి నెలవారీ పరీక్షలతో పాటు మందులు అందించాలని సూచించారు. బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి మందులతో పాటు పౌష్టికాహార కిట్లు అందజేయాలన్నారు. శిబిరంలో డా.లీనా సుప్రియ, డా.గంగాభవాని, డా.కల్యాణ్ చక్రవర్తి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి లింగం సత్యనారాయణ, శంకరం పాల్గొన్నారు.

ఘనంగా హనీమన్ జయంతి



శామ్యూల్ హనీమన్‌కు నివాళులు అర్పిస్తున్న హోమియో వైద్యులు

నరసాపురం: హోమియో పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమన్ 289వ జయంతిని జిల్లా రిజిష్టర్ హోమియో వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టేలర్ హైస్కూల్ సమీపంలో ఉన్న హనీమన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శిరిగినీడి రమేష్, డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హోమియో వైద్యానికి గుర్తింపు ఉందన్నారు. నరసాపురంలో డాక్టర్ నాగభూషణం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంఘ ప్రతినిధులు పల్లా వెంకటేశ్వరరావు, జాన్ హెన్రీ, ఎంఎన్ స్వామి, జనార్ధన్, పావని, శిరిగినీడి ఉమ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేస్తాం

భీమవరం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దుచేస్తామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేస్తామని ఏఐసీసీ ఎన్నికల పరిశీలకుడు మనోజ్ చౌహాన్ న్నారు. బుధవారం భీమవరంలోని పార్టీ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్ అధ్యక్షతన పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లి సేవలో శ్రీరంగనాథరాజు

పెనుగొండ: మండలంలోని సిద్ధాంతం చింతలపాలెంలోని సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మాజీమ ంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం శెట్టిబలిజ సంఘం ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సిద్ధాంతం గ్రామ అధ్యక్షుడు జుత్తిగ దామోదర్ రావు, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, బొక్కా కొండయ్య, పిల్లి దుర్గారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికల జోష్



యనమదుర్రులో టీడీపీ, జనసేన కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ (ఫైల్)



తాడేరులో టీడీపీ, జనసేన నుంచి నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలో సాదరంగా ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ (ఫైల్)

- గ్రామాల్లో టీడీపీ, జనసేనకు ఎదురుదెబ్బ
- వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకు మేలు
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెంటే గ్రామస్తులు

భీమవరం అర్బన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం గత 58 నెలల్లో రికార్డు స్థాయిలో అభివృద్ధి చెందడంతో గ్రామాల్లో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని యనమదుర్రు, దిరుసుమర్రు, చినఅమిరం, రాయలం, వెంప, అనాకోడేరు, కొమరాడ, తాడేరు, బేతపూడి, తుందుర్రు, కొత్తపూసలమర్రు, దొంగపిండి, గూట్లపాడు, గొల్లవానితిప్ప తదితర 25 గ్రామాలు ఉన్నాయి. సుమారు లక్షా 90 వేల వరకు జనాభా ఉండగా సుమారు 72 వేల వరకు ఓటర్లు ఉన్నారు. గత కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఉన్న శాసనసభ్యుడుగా ప్రస్తుత జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అభివృద్ధి పనులు మందకోడిగా సాగడం, పేదలకు ఒక్క సెంటు భూమి ఇవ్వలేదు. 2019లో ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్ అభివృద్ధిలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టించారు.

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెంటే గ్రామస్తులు

ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్ అధికారం చేపట్టగానే 100 పడకల ఆస్పత్రి కోసం రూ. 16 కోట్లు విలువ చేసే 4 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు. అంతేకాకుండా గ్రామాల్లో సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు, ఆర్‌బీకే సెంటర్లు నిర్మించారు. సచివాలయాలు లేనిచోట పంచాయతీ కార్యాలయాలు నిర్మించారు. పట్టణంలో రూ. 100 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, స్వచ్ఛమైన తాగునీరు అందజేసేందుకు చర్యలు చేపట్టడం తదితరులు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన సుమారు 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు. తాడేరు వద్ద గునుపూడి సౌత్‌పై డ్రెయిన్లపై రూ. 2 కోట్ల 30 లక్షలతో వంతెన నిర్మించారు. యనమదుర్రు డ్రెయిన్‌పై 3 వంతెనలకు అప్రోచ్‌ల నిర్మాణాల నిమిత్తం రూ. 36 కోట్లు మంజూరు చేయించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు 4 అండర్ గ్రౌండ్ బ్రిడ్జీలను నిర్మించారు. నాడు -నాడు ద్వారా రూ. 21 కోట్లతో సర్కారు పాఠశాలను అభివృద్ధి చేయించారు. రూ. 20 కోట్లతో గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందింజేసేందుకు జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించడంతో పాటుగా అవసరమైన గ్రామాల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులు నిర్మించారు. నూతన జిల్లాగా పశ్చిమగోదావరిగా ఏర్పడ్డాక భీమవరంను జిల్లా కేంద్రంగా తీసుకువచ్చారు. ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేయించడంతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు గ్రామస్తులు అండగా ఉన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ప్రజలు

గత 58 నెలల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2019లో ఇచ్చిన హామీలను 99.5 శాతం అమలు చేయడంతో వైఎస్సార్ సీపీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, డ్వాక్రా, రైతు రుణమాఫీ, సున్నా వడ్డీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలు 40 నుంచి 60 సంవత్సరాల లోపు వారికి రూ. 18 వేల 750, కాపు మహిళలకు రూ. 15 వేలు, ఆటోవాలాలు, రజకులు, నాయి బ్రాహ్మణులు, మత్స్యకారులకు రూ. 10 వేలు, చేనేత కార్మికులకు రూ. 24 వేలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, జగనన్న విద్యా కానుక, విదేశీ దీవెన ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు నుంచి 10 లక్షలు వరకు లబ్ధి చేకూర్చారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని పేదలకు 33 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అంతేకాకుండా సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్లు, పోర్టులు, పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, 104, 108 సేవలు విస్తృత పరిచారు. ఆరోగ్య శ్రీ పరిధిలో రూ. 5 లక్షలు ఉంటే 25 లక్షలకు పెంచారు. పాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రజలకు అండగా ఉన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మొగ్గు చూపి వైఎస్సార్ సీపీలో జనసేన, టీడీపీ నాయకులు ఆసక్తి చూపుతున్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ఎన్నికల ర్యాలీ

ఉండి: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహారాజు ఆధ్వర్యంలో బైక్, కార్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహారాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, రాష్ట్ర క్షత్రీయ కార్పొరేషన్ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకుడు పాతపాటి శ్రీనివాసరాజు(వాసు), టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు పాల్గొనే ర్యాలీ ఉదయం 7 గంటలకు నియోజకవర్గ పార్టీ కార్యాలయం కాళ్ల మండలం పెదఅమిరం నుంచి ప్రారంభమై మండలంలోని చినపుల్లేరులో ప్రవేశిస్తుందని వివరించారు. అనంతరం పెదపుల్లేరు, కలిసిపూడి, చెరుకువాడ, ఉండి, పాములపర్రు, కోలమూరు, ఆరేడు, పాందువ్వ, ఉణుదుర్రు, యండగండి, చిలుకూరు, మహదేవపట్నం వరకు సాగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వాసుత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాలి



డాక్టర్ సునీల్‌ను అభినందిస్తున్న దృశ్యం

కాళ్ల: ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సరాబు సునీల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సునీల్‌కు ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు ఆసుపత్రి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాలు

మొగల్తూరు: మండలంలోని పేరుపాలెం మోళ్లపర్రు బీచ్ ప్రాంతంలో ఉన్న దశావతార సహిత మహా మత్స్యనారాయణ స్వామి, అష్టలక్ష్మి సమేత ఆదిలక్ష్మి అమ్మవార్ల వార్షిక కల్యాణ మహోత్సవాలు గురువారం నుంచి 13 వరుకు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 11న మత్స్యనారాయణ స్వామి జయంతి సందర్భంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం, హోమంతోపాటు108 సార్లు మత్స్య గాయత్రి మంత్రం జపాన్ని పఠిస్తారని, 12న ఆదిలక్ష్మి అమ్మవారికి విశేషార్చన, 13న శాంతి హోమం, పూర్ణాహుతి, శాంతి కల్యాణం ఉంటుందని పేర్కొన్నారు.

ఉండిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తాం



పాలకోడేరు: గొల్లలకోడేరులో భారీ ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పాలకోడేరు: గొల్లలకోడేరులో మహిళలకు అభివాదం చేస్తున్న పీవీఎల్, ఉమాబాల



కాళ్ల: పెదఅమిరం నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్

కాళ్ల: రానున్న ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయం ఖాయమని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు ధీమా వ్యక్తం చేసారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాళ్ల మండలం పెదఅమిర పార్టీ కార్యాలయం నుండి పాలకోడేరు మండలంలో ర్యాలీ నిర్వహించేందుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దత్తు తమకు ఉందని చెప్పారు. ఉండి, ఆకివీడు, కాళ్ల గ్రామాల్లో కూడా ఒక్కోరోజు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో పాటు కలిసి ర్యాలీలు నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు.

గొల్లలకోడేరులో ఉత్సాహంగా ర్యాలీ

పాలకోడేరు: సాధారణంగా ఒక రాజకీయ పార్టీ ర్యాలీ నిర్వహిస్తే ఆ పార్టీ కార్యకర్తలు హాజరవ్వడం సహజం కానీ బుధవారం పాలకోడేరు మండలంలోని వైఎస్సార్ సీపీ నిర్వహించిన ర్యాలీ వైఎస్సార్ సీపీ విజయాన్ని ఖాయం చేసినట్లే కనిపించిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తొలుత గొల్లలకోడేరులోని సంజన అపార్ట్‌మెంట్స్ ప్రాంతం నుంచి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల టాప్ లేని జీప్‌లో ఊరేగుతూ ర్యాలీ నిర్వహించారు. వారిని అనుసరిస్తూ పెద్ద సంఖ్యలో కార్లు, బైక్‌లతో కార్యకర్తలు ప్రజలు వెన్నంటి పాల్గొన్నారు. జ గరగపర్రు, యండగండి, మైప, కోరుకొల్లు, మోగల్లు పాలకోడేరు, వేంద్ర, కొండేపూడి, శృంగవృక్షం, పెన్నాడ, గొరగనమూడి, విస్సాకోడేరు, మీదుగా కుముదవల్లి వరకూ ర్యాలీ సాగింది. ప్రతి గ్రామంలోనూ గ్రామస్తులు ర్యాలీలో కలిసి ఊరేగుతూ, శివారు వరకూ వచ్చి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బొల్లా శ్రీనివాస్, కాశీ విశ్వనాథరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, సామంతపూడి బాబు, పంపన శ్రీను, ఆకుల బుజ్జి, చిల్లా రత్నరాజు, గోడి భూషణం, గెడ్డం జోషి, జాలే సునీత, డాక్టర్ డీఆర్ స్వర్ణలత, దెందుకూరి వెంకటరాజు, షేక్ పాపా సాహెబ్, గరగపర్రు అబ్బులు, గులిపల్లి అచ్చారావు, వేగేశ్న జయరామ కృష్ణంరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, పీవీఆర్‌కే ఆంజనేయరాజు, అన్యం కృష్ణ, పుప్పాల పండు, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బైక్ ర్యాలీకి విశేష స్పందన

ఆకివీడు: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పాలకోడేరు మండలంలో జరిగిన మోటారు సైకిల్, కార్ల ర్యాలీకి విశేష స్పందన వచ్చిందని భీమవరం అసెంబ్లీ పరిశీలకులు, మండల సమన్వయకమిటీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు చెప్పారు. బుధవారం ర్యాలీ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ర్యాలీకి అడుగడుగునా అపూర్వ స్పందన లభించిందన్నారు. ప్రజలు రోడ్డు వెంబడి స్వాగతం పలికారని చెప్పారు. ర్యాలీలో ఆకివీడు మండలం నుంచి గంగాధరరావుతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైఎస్సా ర్‌సీపీ మండల అధ్యక్షులు అన్యెం కృష్ణ, యువజన కమిటీ మండల అధ్యక్షుడు చిక్కాల రామాంజనేయులు(చిన్నా), పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, జేసీఎస్ కన్వీనర్లు పుప్పాల పండు, శిరపు శ్రీనివాస్, ఎస్కే హుస్సేన్, కఠారి కేశవరావు, రామకృష్ణ, ఇందుకూరి నారాయణరాజు, వానపల్లి భాస్కరరావు, నాతిరెడ్డి అన్నవరం, అల్లూరి తమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువునందు లైసెన్సు హక్కుకై టెండరుకమ బహిరంగ వేలం పాట ప్రకటన

[illegible]

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి



ఉండి: ఉణుదుర్రులో సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఆకివీడు: కుప్పనపూడి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు.

ఉండి: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని ఉణుదుర్రు వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం గ్రామంలో సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచిని వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు మేలు చేసిన వారి రుణం తీర్చుకోవడం మనిషిగా మన కనీస ధర్మమని దానిని పాటించేందుకు యావత్తు గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కూనపరాజు వర్మ, సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు అల్లూరి మాధవి అంజిరాజు, గొర్రుముచ్చు సుందర్‌కుమార్, అల్లూరి అంజిరాజు, ఫైలా సత్యనారాయణ, దాట్ల కార్మరాజు, బండి మధు, గోపే మనోహర్ పాల్గొన్నారు.

పీవీఎల్‌ను గెలిపించాలి

ఆకివీడు: ప్రజల సంక్షేమాన్ని కోరే పీవీఎల్ నర్సింహరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మెంటే లక్ష్మణరావు కోరారు. మండలంలోని కుప్పనపూడి గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అలుపెరుగని సేవలందించిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహహరాజు ప్రజల మనిషిగా, అందరివాడిగా నిలిచారన్నారు. ప్రజా సంక్షేమాని కోరుతూ సంక్షేమ పథకాల్ని అర్హులైన వారందరికీ అందజేస్తూ, గ్రామాల్లో సమస్యల్ని తక్షణం పరిష్కరిస్తూ వచ్చారని చెప్పారు. నిత్యం ప్రజల్లో తిరిగే వ్యక్తి పీవీఎల్‌ను గెలిపించడం ద్వారా జగన్ మళ్లీ సీఎం అవుతారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మెంటే లక్ష్మణరావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కొనసాగించారు. ప్రచారంలో నాయకులు కట్రెడ్డి సత్యన్నారాయణ, పన్నాసి వెంకన్న, చిట్టిబొమ్మ లక్ష్మణరావు, నూకల సత్యన్నారాయణ, నంద్యాల శివయ్య, ముక్కు చంటి, అంగర రాము, తొంటా కృష్ణ, యరగోగు రంగారావు, యర్రంశెట్టి ప్రసాద్, నంద్యాల శివన్నారాయణ, యాళ్ల రవి కుమార్, నానిన అంజి, పాల్గొన్నారు.


వలంటీర్లపై చంద్రబాబు మొసలి కన్నీరు

పాలకొల్లు అర్బన్: వలంటీర్లపై చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తూ వారికి జీతం రూ.10 వేలు ఇచ్చి వారి సేవలను కొనసాగిస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని టీటీడీ సభ్యు డు మేకా శేషుబాబు విమర్శించారు. పూలపల్లిలో బుధవారం అయన విలేకరులతో మాట్లాడారు. గతంలో చంద్రబాబు వలంటీర్లను ఘోరంగా అవమానించారన్నారు. గోనె సంచులు మోసేవారని, మగవారు లేనప్పుడు తలుపులు కొడుతూ మహిళలను మానసికంగా వేధిస్తున్నారని విమర్శించారని అన్నారు. ఇప్పుడు అధికార దాహంతో మాట మార్చారని దుయ్యబట్టారు. వలంటీర్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రులన్నారు. సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు అవమానాలను భరించలేక వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారని, ఇది చూసి ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవ్వడం చూసి చంద్రబాబు మాటమార్చారని స్పష్టం చేశారు. ఇప్పటికే వారి మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు విశ్వసించడం లేదని విమర్శించారు. విలేకరుల సమావేశంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఎం.మైఖేల్‌రాజు, మరపట్ల ప్రవీణ్‌కుమార్, వాకా సత్తిబాబు, బందెల నరేష్, నాగాబత్తుల జాన్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయం వద్ద సామూహిక కుంకుమ పూజలు

మొగల్తూరు: మొగల్తూరు పంచాయతీలోని కుక్కలవారితోటలో ఉన్న చెట్టు కింద ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా బుధవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉగాది పండుగను పురష్కరించుకుని మంగళవారం రాత్రి అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించి అమ్మవారిని సాగనంపారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు చేశారు.

మద్యం షాపుల తనిఖీ



మద్యం షాపులను తనిఖీ చేస్తున్న ప్రత్యేక బృందం.

ఆకివీడు: ఎన్నికల నేపథ్యంలో మద్యం షాపుల వద్ద ఉన్న నిల్వలు, రికార్డులను మండల ప్రత్యేక బృందాలు మండలంలోనూ, నగర పంచాయతీ పరిధిలోనూ మంగళ, బుధవారాల్లో తనిఖీలు చేశారు. తనిఖీల వివరాలను బృందంలోని అధికారులు బుధవారం విలేకరులకు తెలిపారు. ఆయా షాపుల్లో మద్యం అమ్మకాలు, నగదు, రికార్డులు, నిల్వలు, భౌతిక నిల్వలను పరిశీలించామని వివరించారు. ఆన్‌లైన్ అమ్మకాలు, స్టాక్ ఆయా ప్రాంతాల్లో సక్రమంగా ఉందని తెలిపారు. దుంపగడప గ్రామంలోని మద్యం దుకాణం వద్ద సీసీ కెమెరాను తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. ఒక వ్యక్తికి మూడు బాటిల్స్‌కు మించి అమ్మకూడదని ఆ విధంగా సీసీ కెమెరాల ద్వారా పరిశీలన జరుగుతుందన్నారు. ఎన్నికల్లో మద్యం విచ్చలవిడిగా లభించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందుకు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీ బృందంలో తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఓ శ్రీకర్, ఏఎస్ఐ సత్యనారాయణ, కమిషనర్ జి.కృష్ణమోహన్ తదితరులున్నారు.